# యూపీ నుంచి నగరానికి

# అక్రమ ఆయుధాలు

## ఇద్దరు అంతర్రాష్ట్ర నేరగాళ్ల అరెస్టు

- 5 నాటు తుపాకులు, 18 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు



పోలీసులు అరెస్టు చేసిన నిందితులు



సమావేశంలో మాట్లాడుతున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు




స్వాధీనం చేసుకున్న తుపాకులు, బుల్లెట్లు

నాగోలు: ఉత్తరప్రదేశ్ నుంచి నగరానికి అక్రమంగా తుపాకులు (తపంచాలు) తీసుకువచ్చి విక్రయించే ప్రయత్నం చేసిన ఇద్దరు అంతర్రాష్ట్ర నేరగాళ్లను మహేశ్వరం జోన్ ఎస్ఓటీ పోలీసులు, బాలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. 5 నాటు తుపాకులు, 18 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. గురువారం ఎల్బీనగర్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ నగరం జీనా ఇనాయత్ ఖాన్ కాలనీకి చెందిన మహ్మద్ జీషన్ అలియాస్ జీఖాన్ (28) 2016లో తన తల్లిదండ్రులు, సోదరితో కలిసి హైదరాబాద్‌కు వలస వచ్చి సంతోష్‌నగర్ రక్షాపురంలో నివాసం ఉంటున్నాడు. మహ్మద్ జీషన్ 2019లో సంతోష్‌నగర్‌లో హెయిర్ సెలూన్ షాప్‌ను ఏర్పాటు చేశాడు. దీంతోపాటు నగరంలోని రక్షాపురం, గోల్కొండ, బాలాపూర్‌లో మరో మూడు హెయిర్ సెలూన్ షాపులను నడుపుతున్నాడు. సొంత గ్రామస్థుడైన తన స్నేహితుడు మహ్మద్ అమీర్ (24)ను నగరానికి తీసుకువచ్చి బాలాపూర్ ఎక్స్ రోడ్స్‌లోని జీషన్ హెయిర్ సెలూన్ షాప్‌లో పనిలో పెట్టాడు. మహ్మద్ జీషన్ మద్యం, విలాసవంతమైన జీవితానికి బానిసయ్యాడు. హెయిర్ సెలూన్‌తో వచ్చే సంపాదన విలాసాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలనుకున్నాడు. తక్కువ ధరకు దేశీయ ఆయుధాలను కొనుగోలు చేసి నగరంలో అవసరమైన వ్యక్తులకు అధిక ధరకు విక్రయించాలని పథకం వేశాడు. ఈ విషయాన్ని మహ్మద్ అమీర్‌కు తెలియజేయడంతో ఇందుకు అతను కూడా అంగీకరించాడు. జీషన్ ఉత్తర ప్రదేశ్‌లోని స్వగ్రామానికి చెందిన తన స్నేహితుడు అర్షి ఖాన్‌ను సంప్రదించాడు, అతను యూపీలోని రాంపూర్ ప్రాంతంలో అక్రమ తుపాకుల తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్నాడు. వారి ప్రణాళిక ప్రకారం కొన్ని రోజుల క్రితం వారు రాంపూర్ నగరానికి చెందిన అర్షి ఖాన్ నుంచి 5 రకాల తపంచాలను తకువ ధరకు కొనుగోలు చేశారు. హైదరాబాద్ నగరంలోని సంఘ వ్యతిరేక శక్తులకు తమ పరిచయాల ద్వారా ఒక్కటి రూ. 2 లక్షలకు విక్రయించడానికి తమ వద్ద ఉంచుకున్నారు. ఈ మేరకు గురువారం ఉదయం జీషన్, అమీర్‌లు బాలాపూర్ సెలూన్‌లో తుపాకులు ఉంచడానికి వెళుతుండగా.. విశ్వసనీయ సమాచారం అందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ టీమ్, బాలాపూర్ పోలీసులతో కలిసి బాలాపూర్ పరిధిలోని రాయల్ కాలనీ వద్ద నిందితులను అదుపులోకి... నిందితులను అదగించి వారి వద్ద నుంచి 5 దేశీయ తపంచాలు, 18 రౌండ్ల బుల్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతా రెడ్డి, అడిషనల్ డీసీపీ మహ్మద్ షాకిర్ హుస్సేన్, ఏసీపీ జానకిరెడ్డి పాల్గొన్నారు.

## సెలూన్ షాప్ ముసుగులో

# తుపాకుల దందా

### యూపీ నుంచి వచ్చి మూడు షాపులు నడుపుతున్న యువకులు

- జల్సాలకు అలవాటు పడి అందులోనే దందా
- ఇద్దరు అరెస్ట్, ఐదు తుపాకులు, బుల్లెట్లు సీజ్



**ఎల్బీనగర్, వెలుగు:** సెలూన్‌షాపు ముసుగులో అక్రమంగా తుపాకులు అమ్ముతున్న అంతరాష్ట్ర ముఠాను మహేశ్వరం జోన్ ఎస్‌ఓటీ, బాలాపూర్ పోలీసులు కలిసి అరెస్టు చేశారు. బుధవారం ఎల్బీనగర్‌లోని తన క్యాంపు ఆఫీస్‌లో రాచకొండ సీపీ సుధీర్ బాబు ఈ కేసు వివరాలను వెల్లడించారు. యూపీలోని రాంపూర్‌కు చెందిన మహ్మద్ జీషన్ అలియాస్ జీఖాన్ 2016లో తన కుటుంబంతో కలిసి సిటీకి వలస వచ్చాడు. సంతోష్‌నగర్‌లో నివాసం ఉంటూ రక్షాపురం, గోల్కొండ, బాలాపూర్ లో మరో మూడు హెయిర్ సెలూన్ షాపులు ఏర్పాటు చేశాడు. తన సొంతూరుకు చెందిన అతని స్నేహితుడు మహ్మద్ అమీర్ (24)ను కూడా సిటీకి తీసుకువచ్చి, బాలాపూర్ ఎక్స్ రోడ్ లోని తన షాపులో పనికి పెట్టాడు. సెలూన్ల ద్వారా వచ్చే ఆదాయం తన జల్సాలు, లగ్జరీ జీవితానికి సరిపోక ఆయుధాల వ్యాపారం చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ విషయాన్ని అమీర్‌కు తెలియజేయగా, అతను కూడా అంగీకరించాడు. దీంతో యూపీలో అక్రమ తుపాకుల తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్న తన మరో స్నేహితుడు అర్షిఖాన్ ను సంప్రదించి, 5 రకాల తుపాకులను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. అనంతరం వాటిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి, సంఘ వ్యతిరేక శక్తులకు ఒక్కోటి రూ.2 లక్షలకు విక్రయించడానికి తమ వద్ద ఉంచుకున్నారు. బుధవారం ఉదయం జీషన్, అమీర్ కలిసి బాలాపూర్ సెలూన్ లో తుపాకులు ఉంచడానికి వెళ్తుండగా, విశ్వసనీయ సమాచారంతో పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి 5 కంట్రీమేడ్ తుపాకులు, 18 రౌండ్ల బుల్లెట్లు, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

నవతెలంగాణ

# విదేశీ కంట్రీమేడ్ వెపన్స్ విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్



- 5 తపంచస్ ఆయుధాలు, 18 లైవ్ బుల్లెట్లు స్వాధీనం
- కమిషనర్ సుధీర్ బాబు

నవతెలంగాణ-హయత్‌నగర్

హెయిర్ సెలూన్ షాప్ నడిపిస్తూ విదేశీ కంట్రీమేడ్ వెపన్స్ విక్రయిస్తున్న ఇద్దరి వ్యక్తులను మహేశ్వరం ఎస్ఓటీ పోలీసులు, బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా కలిసి అదుపులోకి తీసుకున్నారు. అందుకు గల వివరాలను గురువారం రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహమ్మద్ జి షాన్. ఇతను ఆరో తరగతి వరకు చదువుకున్నాడు. 2016లో కుటుంబ సభ్యులంతా కలిసి హైదరాబాద్ నగరానికి వలస వచ్చారు. కొంతకాలంగా హెయిర్ సెలూన్ దుకాణంలో పనిచేసుకొని 2019లో సొంతంగా రాక్షపురం, గోల్కొండ, బాలాపూర్లలో హెయిర్ సెలూన్ దుకాణాలను సొంతంగా ప్రారంభించాడు. అతనికి తోడు ఉత్తరప్రదేశ్ ప్రాంతానికి చెందిన మహమ్మద్ అమీర్ కూడా అతని వెంటే ఉండి హెయిర్ సెలూన్ దుకాణంలో పనిచేస్తూ ఉండేవాడు. వీళ్ల జల్సాలకు డబ్బులు సరిపడ లేకపోవడంతో ఉత్తరప్రదేశ్‌లోని అర్బీఖాన్ వద్ద నుండి తక్కువ ధరకు విదేశీ కంట్రీమేడ్ వెపన్స్ కొనుగోలు చేసి, హైదరాబాద్ నగరంలో ఎక్కువ ధరకు విక్రయించేందుకు అతని హెయిర్ స్టైల్ దుకాణంలో వెపన్స్ దాచిపెట్టాడు. విశ్వసనీయ సమాచారం అందుకున్న పోలీసులు.. అతని దుకాణంపై దాడి చేసి అందులో ఉన్న 5 తపంచస్ ఆయుధాలు, 18 లైవ్ బుల్లెట్లను, రెండు ఫోన్లను స్వాధీనం చేసుకొని, వారిని రిమాండ్ తరలించినట్లు సీపీ వెల్లడించారు. మీడియా సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, మహేశ్వరం జోన్ డీసీపీ షాకీర్ హుస్సేన్, మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి పాల్గొన్నారు.

## నమ్మించి డబ్బులు కాజేసిన నలుగురు అరెస్ట్



స్నేహితుడిని నమ్మించి అతని వద్ద ఉన్న డబ్బులు కాజేసిన ముఠాను బాలాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు నిందితుల వివరాలు మీడియాకు వెల్లడించారు. మహమ్మద్ జాకీర్ అనే వ్యక్తి కబీర్‌కు ప్లాట్ల ద్వారా వచ్చిన రూ.29లక్షల నగదును ఇవ్వాల్సి ఉంది. ఆ నగదును కబీర్ తీసుకోవడానికి అందుబాటులో లేకపోవడంతో జాకీర్ కుమారుడి స్నేహితుడైన ఎర్రకుంటకు చెందిన సయ్యద్ అబ్దుల్ ఖాదర్‌కు ఇవ్వాలని కబీర్ జాకీర్‌కు చెప్పాడు. దీంతో ఆ నగదును ఖాదర్ అతని మామ ముంతాజ్ భాగ్‌కు చెందిన హబీబ్ హరూన్‌లు కలిసి కాజేయాలని పథకం వేసుకున్నారు. వీరిద్దరికి తోడుగా వర్ధన్, రషీద్, రాశి కాంత్ బర్దన్ అలియాస్ కిట్టులకు కాజేయగా వచ్చిన నగదులో కొంత భాగం ఇస్తామని చెప్పడంతో వీరంతా కలిసి పథకం వన్నారు. మహమ్మద్ జాకీర్‌ను డబ్బులు తీసుకొని బాలాపూర్ పరిధిలోని టోటల్ గ్యాస్ వద్దకు రావాలని ఖాదర్ చెబుతాడు. జాకీర్ ప్రతి కదలికను ఖాదర్ తన అనుచరులకు చేరవేశాడు. జాకీర్‌తో పాటు అతని స్నేహితుడు హబీబుల్లాలు రాగానే ఖాదర్ అనుచరులు ద్విచక్ర వాహనంపై వచ్చి వారిని చితకబాది వారి వద్ద ఉన్న రూ.29లక్షల నగదును అపహరించి అక్కడి నుంచి పరారై పారిపోయారు. అందులో నుండి ఒక్కొక్కరికి రూ.20వేల చొప్పున నగదును పంచిపెట్టి.. మిగతా డబ్బును ఖాదర్ తన ఇంటికి తీసుకొని వెళ్లి దాచిపెట్టుకున్నాడు.

ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి 28 లక్షల 20000 నగదు, ఒక ద్వీ చక్ర వాహనాన్ని, నాలుగు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. తర్వాత వారిని రిమాండ్‌కు తరలించినట్లు సీపీ వెల్లడించారు. ప్రస్తుతం రసీదు పరారీలో ఉన్నాడని అతడి కోసం పోలీసులు గాలిస్తుట్లు తెలిపారు. ఈ సమవేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఎస్ఓ డిసిపి, మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

- నిందితుడి వద్ద నుండి సుమారు రూ.20లక్షల విలువ గల సొత్తు రికవరీ
- రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు

జల్సాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన నిందితుడిని పహాడీ షరీఫ్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వివరాలను రాచకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ సుధీర్ బాబు గురువారం ఎల్బీనగర్‌లో ఉన్న సీపీ క్యాంప్ కార్యాలయంలో మీడియాకు వెల్లడించారు.





మహబూబ్ నగర్‌కు చెందిన అల్లం శివ. ఇతడు నగరంలోని శాలిబండలో కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. జల్సాలకు అలవాటు పడి తాళం వేసిన ఇళ్లను రెక్కి నిర్వహించి, తాళాలు పగలగొట్టి బీరువాలో ఉన్న విలువైన వస్తువులను అపహరించేవాడు. ఈ ఏడాది పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులు, శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకటి, ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక కేసు అతడిపై నమోదైనట్టు వివరించారు. వాహనాల తనిఖీలో అనుమానస్పదంగా కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకొని తమదైన శైలిలో పోలీసులు విచారించి.. నిందితుడి వద్ద నుండి 13 తులాల బంగారం, 41 తులాల వెండి, 50 వేల నగదు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ.20 లక్షలు ఉంటుందని వెల్లడించారు. కమిషనర్ వెంట మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, మహేశ్వరం ఏసీపీ జానకి రెడ్డి, పహాడీ షరీఫ్ ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి, క్రైమ్ ఇన్‌స్పెక్టర్ జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆయుధాలు విక్రయిస్తున్న ముఠా అరెస్టు

- బాలాపూర్, మహేశ్వరం పోలీసుల ఆపరేషన్
- ఇద్దరు నిందితుల అరెస్టు
- నేరాల నియంత్రణకు కఠిన చర్యలు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు

ఎల్బీనగర్, మే 29 : రాచకొండ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, మూడు కేసులను ఛేదించి, నిందితులను అరెస్టు చేశారు. ఆయుధాలు విక్రయిస్తున్న ముఠాతో పాటు, కరుడుగట్టిన దొంగను, భూమిని విక్రయిస్తామని చెప్పి అడ్వాన్స్ గా ఇచ్చిన నగదును చోరీ చేసిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు ప్రత్యేక సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేరస్థులు చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీసులు ఛేదించిన కేసుల వివరాలను వెల్లడించారు.బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందంతో కలిసి అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి దేశ తయారీ ఆయుధాలను (తపంచాలు), బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. వివరాల్లోకి వెళితే... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాంపూర్ నగర్ జిల్లా, జీనా ఇనాయత్ ఖాన్ కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ జీషాన్, మహమ్మద్ అమీర్ అనే ఇద్దరు హైదరాబాద్ లోని సంతోష్ నగర్‌లో నివసిస్తున్నారు. మహమ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్(28) సంతోష్ నగర్ లో హెయిర్ సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు. తనకు సహాయంగా ఉండడానికి, మహమ్మద్ అమీర్ అలియాస్ రాజా( 24)ను నియమించుకున్నారు. మహమ్మద్ జీషాన్ మద్యం, విలాసవంతమైన జీవనశైలి ఇతర చెడు అలవాట్లకు బానిసయ్యారు. సులభంగా డబ్బు సంపాదించడానికి, తక్కువ ధరలకు దేశీయంగా తయారు చేసిన ఆయుధాలను కొనుగోలు చేసి, హైదరాబాద్ నగరంలో అధిక ధరలకు విక్రయించాలని పథకం వేశారు. అదే విషయాన్ని అమీర్కు చెప్పాడు. ఈ క్రమంలో జీషాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ నగరంలో నివసిస్తున్న తన స్నేహితుడు అర్షి ఖాన్ను సంప్రదించాడు. అతడికి అక్రమ తుపాకీ తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్నాయి. వారి ప్రణాళిక ప్రకారం, కొన్ని రోజుల క్రితం వారు ఉత్తరప్రదేశ్ లోని రాంపూర్ నగరం నుండి 5 వివిధ రకాల తపంచాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించారు. కాగా, 29వ తేదీన ఉదయం 9 గంటలకు జీషన్, అమీర్ బాలాపూర్ ఉన్న సెలూన్ దుకాణంలో తుపాకీలను ఉంచడానికి వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందం బాలాపూర్ పరిధిలోని రాయల్ కాలనీ వద్ద నిందితులను అడ్డుకుని 5 కంట్రీ మేడ్ తపంచాస్ తుపాకులు, 18 లైవ్ రౌండ్లను స్వాధీనం చేసుకున్నారు.



**పహాడిషరీఫ్‌లో**

**కరుడుగట్టిన దొంగ అరెస్టు**

పహాడిషరీఫ్ తోపాటు వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ ఇండ్లలో వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్థుడు అల్లం శివను అరెస్టు చేశారు. ఇతడిపై గతంలో ఏడు కేసులు నమోదయ్యాయి. ఇతడి నుంచి 13 తులాల బంగారు ఆభరణాలు, 41 తులాల వెండి ఆభరణాలు, రూ. 50వేల నగదు, 1 టీవీఎస్, 1 రాయల్ ఎన్ఫీల్డ్ మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. అల్లం శివ... గాజులపేట గ్రామం మహబూబ్ నగర్ నుంచి హైదరాబాద్ లోని అంబర్ పేట బతుకమ్మ కుంటకు వచ్చారు. అతను గంజాయి, మద్యం, సిగరెట్లు, ఆన్లైన్ బెట్టింగ్ కు బానిసయ్యాడు. విలాసవంతమైన అవసరాల కోసం క్రమం తప్పకుండా నేరాలు చేస్తున్నాడు. పాత కేసుల్లో అక్టోబర్2024 నెలలో జైలు నుండి విడుదలయ్యాడు. తన విలాసాలకు తగినంత డబ్బు లేకపోవడం ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో నిందితుడు పట్టుబడ్డాడు. 29న ఉదయం 6 గంటలకు హైదరాబాద్లోని శాలిబండ వద్ద నిందితుడు దొంగిలించబడిన సొత్తును విక్రయించడానికి వెళుతుండగా పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలోని క్రైమ్ బృందం పట్టుకుని, అరెస్టు చేశారు.

**భూమి విక్రయిస్తామని మోసం.29 లక్షలు చోరీ చేసిన నలుగురు అరెస్టు**

బాలాపూర్ పోలీసులు నలుగురు నేరస్తులను అరెస్టు చేసి, రూ. 28.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... సయ్యద్ అబ్దుల్ ఖాదర్(34) ఎర్రకుంటలో ఉంటున్నాడు. హబీబ్ హరూన్ ( 41) జమాల్ బండాలోని ముంతాజ్ బాగ్ లో ఉంటున్నాడు. వర్ధన్ రవి (34) చాంద్రాయణగుట్ట లోని కుమ్మరివాడి లో ఉంటున్నాడు. రషీద్ ఖాన్ పరారీలో ఉన్నాడు. రవికాంత్ బర్దన్ (31) హాసింగ్ బోర్డు కాలనీ, లక్ష్మీగూడ రిలేషన్ లో ఉంటున్నాడు. ఇలియాస్( 25) సంతోష్ నగర్ లో ఉంటున్నాడు. మహమ్మద్ జబీర్ (58) తన అల్లుడు శ్రీ కబీర్ కు తన బంధువు ఒవేద్ ద్వారా ప్లాట్ కొనుగోలు కోసం రూ. 29 లక్షల నగదును అందజేశాడు. శ్రీ కబీర్ హైదరాబాద్లో అందుబాటులో లేనందున ఇచ్చిన డబ్బును ఇలియాస్ స్నేహితుడు ఎర్రకుంట ఖాదర్ అలీకి అప్పగించమని కోరాడు. ఖాదర్ తీసుకున్న డబ్బును దోచుకోవడానికి వర్ధన్, కిట్టు, హబీబ్ హరూన్ పథకం వన్నారు. డబ్బును దోచుకోవడానికి రషీద్, రవికాంత్ బర్దన్ అలియాస్ కిట్టును సంప్రదించారు. వారి పథకం రూ. 29 లక్షల నగదును ఎర్రకుంటలోని బోటల్ గ్యాస్ వద్ద దోచుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నగదు చోరీ చేసిన నలుగురిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 28.20 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

మూడు కేసుల్లో నిందితులను సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, అదనపు డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ జానకిరెడ్డి, సీఐ గురువారెడ్డి, SHO పహాడిషరీఫ్ PS మరియు CH. జితేందర్ రెడ్డి, డిటెక్టివ్ బృందం పోలీసులు అరెస్టు చేసి, జైలుకు తరలించారు.

# బాలాపూర్, మహేశ్వరం ఎస్వోటీ పోలీసుల ఆపరేషన్

- నిందితుల అరెస్టు
- నేరాల నియంత్రణకు కఠిన చర్యలు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు



మూడు కేసులను ఛేదించి నిందితులను అరెస్టు చేసిన రాచకొండ పోలీసులు

వాగోల్, మే 29 (ఆంధ్రప్రభ) : రాచకొండ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, మూడు కేసులను ఛేదించి, నిందితులను అరెస్టు చేశారు. ఆయుధాలు విక్రయిస్తున్న ముఠాతో పాటు, కరుడుగట్టిన దొంగను, భూమిని విక్రయిస్తామని చెపి ్చ, అడ్వాన్స్‌గా ఇచ్చిన నగదును చోరీ చేసిన నలుగురు నిందితులను అరెస్టు చేశారు. గురువారం ఎల్బీనగర్ లోని రాచకొండ క్యాంపు కార్యాలయంలో సీపీ సుధీర్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా సుధీర్ బాబు మాట్లాడుతూ... నేరస్తులు చట్టం నుంచి తప్పించుకోలేరని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు అధిక ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాచకొండ పోలీసులు ఛేదించి కేసుల వివరాలను వెల్లడించారు.బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందంతో కలిసి అంతర్రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి, వారి వద్ద నుంచి దేశ తయారీ ఆయుధాలను (తపంచాలు), బుల్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. వివరాల్లోకి వెళితే.... ఉత్తరప్రదేశ్ రాష్ట్రం రాంపూర్ నగర్ జిల్లా, జీనా ఇనాయత్ ఖాన్ కాలనీలో నివసిస్తున్న మహమ్మద్ జీషాన్, మహమ్మద్ అమీర్ అనే ఇద్దరు హైదరాబాద్ లోని సంతోష్ నగర్ లో నివసిస్తున్నారు. మహమ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్(28) సంతోష్ నగర్ లో హెయిర్ సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు. తనకు సహాయంగా ఉండడానికి, మహమ్మద్ అమీర్ అలియాస్ రాజా( 24)ను నియమించుకున్నాడు. మహమ్మద్ జీషాన్ మద్యం, విలాసవంతమైన జీవనశైలి ఇతర చెడు అలవాట్లకు బానిసయ్యాడు. సులభంగా డబ్బు సంపాదించడానికి, తక్కువ ధరలకు దేశీయంగా తయారు చేసిన ఆయుధాలను కొనుగోలు చేసి, హైదరాబాద్ నగరంలో అధిక ధరలకు విక్రయించాలని పథకం వేశాడు. అదే విషయాన్ని అమీర్‌కు చెప్పాడు. ఈ క్రమంలో జీషాన్ ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని రాంపూర్ నగరంలో నివసిస్తున్న తన స్నేహితుడు అర్షి ఖాన్‌ను సంప్రదించాడు. ఇతడికి అక్రమ తుపాకీ తయారీదారులతో సంబంధాలు కలిగి ఉన్నాడు. వారి ప్రణాళిక ప్రకారం, కొన్ని రోజుల క్రితం వారు ఉత్తరప్రదేశ్ లోని రాంపూర్ నగరం నుండి 5 వివిధ రకాల తపంచాలను సేకరించి, హైదరాబాద్ కు తరలించాడు. కాగా, 29వ తేదీన ఉదయం 9 గంటలకు జీషన్, అమీర్ బాలాపూర్ ఉన్న సెలూన్ దుకాణంలో తుపాకీలను ఉంచడానికి వెళ్తున్నారు. విశ్వసనీయ సమాచారంతో బాలాపూర్ పోలీసులు, మహేశ్వరం ఎస్వోటీ బృందం బాలాపూర్ పరిధిలోని రాయల్ కాలనీ వద్ద నిందితులను అడ్డుకుని 5 కంట్రీ మేడ్ తపంచాస్ తుపాకులు, 18 లైవ్ రౌండ్లను స్వాధీనం చేసుకున్నారు.

**పహాడిషరీఫ్‌లో కరుడుగట్టిన దొంగ అరెస్టు**

పహాడిషరీఫ్‌తోపాటు వివిధ పోలీస్ స్టేషన్ ప్రాంతాల్లో ప్రజలను భయాందోళనలకు గురిచేస్తూ ఇండ్లలో వరుస చోరీలకు పాల్పడుతున్న పాత నేరస్తుడు అల్లం శివని అరెస్టు చేశారు. ఇతడిపై గతంలో ఏడు కేసులు నమోదయ్యాయి. ఇతడి నుంచి 13 తులాల బంగారు ఆభరణాలు, 41 తులాల వెండి ఆభరణాలు, రూ, 50వేల నగదు, 1 కెటిఎమ్, 1 రాయల్ ఎన్‌ఫీల్డ్ మోటార్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... అల్లం శివ... గాజులపేట గ్రామం మహబూబ్ నగర్ నుంచి హైదరాబాద్ లోని అంబర్ పేట బతుకమ్మ కుంటకు వచ్చాడు. అతను గంజాయి, మద్యం, సిగరెట్లు, ఆన్‌లైన్ బెట్టింగ్ కు బానిసయ్యాడు. విలాసవంతమైన అవసరాల కోసం క్రమం తప్పకుండా నేరాలు చేస్తున్నాడు. పాత కేసుల్లో అక్టోబర్-2024 నెలలో జైలు నుండి విడుదలయ్యాడు. తన విలాసాలకు తగినంత డబ్బు లేకపోవడం ఇండ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన చోరీ కేసులో నిందితుడు పట్టుబడ్డాడు. 29న ఉదయం 6 గంటలకు హైదరాబాద్‌లోని శాలిబండ వద్ద నిందితుడు దొంగిలించబడిన సొత్తును విక్రయించడానికి వెళుతుండగా పహాడిషరీఫ్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ నేతృత్వంలోని క్రైమ్ బృందం పట్టుకుని, అరెస్టు చేశారు.

**భూమి విక్రయిస్తామని మోసం**

**29 లక్షలు చోరీ చేసిన నలుగురు అరెస్టు**

బాలాపూర్ పోలీసులు నలుగురు నేరస్తులను అరెస్టు చేసి, రూ. 28.20 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళ్తే... సయ్యద్ అబ్దుల్ ఖాదర్(34) ఎర్రకుంటలో ఉంటున్నాడు. హబీద్ హరూన్ ( 41) జమాల్ బండాలోని ముంతాజ్ బాగ్ లో ఉంటున్నాడు. వర్ధన్ రవి (34) చాంద్రాయణగుట్టలోని కుమ్మరి వాడి లో ఉంటున్నాడు. రషీద్ ఖాన్ పరారీలో ఉన్నాడు. రసికాంత్ బర్ధన్ (31) హౌసింగ్ బోర్డు కాలనీ, లక్ష్మీగూడ రిలేషన్ లో ఉంటున్నాడు. ఇలియాస్( 25) సంతోష్ నగర్ లో ఉంటున్నాడు. మహమ్మద్ జకీర్ (58) తన అల్లుడు శ్రీ కబీర్ కు తన బంధువు ఒబేద్ ద్వారా ప్లాట్ కొనుగోలు కోసం రూ. 29 లక్షల నగదును అందజేశాడు. శ్రీ కబీర్ హైదరాబాద్‌లో అందుబాటులో లేనందున ఇచ్చిన డబ్బును ఇలియాస్ స్నేహితుడు ఎర్రకుంట ఖాదర్ అలీకి అప్పగించమని కోరాడు. ఖాదర్ తీసుకున్న డబ్బును దోచుకోవడానికి వర్ధన్, కిట్టు, హబీబ్ హరూన్ పథకం పన్నాడు. డబ్బును దోచుకోవడానికి రషీద్, రసికాంత్ బర్ధన్ అలియాస్ కిట్టును సంప్రదించాడు. వారి పథకం రూ. 29 లక్షల నగదును ఎర్రకుంటలోని టోటల్ గ్యాస్ వద్ద దోచుకున్నారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు నగదు చోరీ చేసిన నలుగురిని అరెస్టు చేశారు. వీరి నుంచి రూ, 28.20 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.మూడు కేసుల్లో నిందితులను సీపీ సుధీర్ బాబు పర్యవేక్షణలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, అదనపు డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ జనాకీరెడ్డి, సీఐ గురువా రెడ్డి, ఎస్ హెచ్ ఓ పహాడిషరీఫ్ మరియు సిహెచ్. జితేందర్ రెడ్డి, డిటెక్టివ్ బృందం పోలీసులు అరెస్టు చేసి, జైలుకు తరలించారు.

# నాటుతుపాకులు విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు

- ఐదు తుపంచాలు, 13 లైవ్ రౌండ్స్, షర్ట్‌గన్స్ షెల్స్ 5 స్వాధీనం
- వివరాలు వెల్లడించిన రాచకొండ సిపి సుధీర్‌బాబు




**మన తెలంగాణ/సిటీ బ్యూరో :** నాటుతుపాకులు విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను మహేశ్వరం ఎస్‌ఓటి, బాలాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి ఐదు తుపంచాలు, 13 లైవ్ రౌండ్స్, షర్ట్‌గన్స్ షెల్స్ 5, రెండు మొబైల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఎల్‌బి నగర్‌లోని క్యాంప్ ఆఫీస్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాచకొండ సిపి సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, రాంపూర్ సిటీ, జీనా ఇనాయత్ ఖాన్‌కు చెందిన మహ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్ నగరంలోని సంతోష్‌నగర్, రక్షాపురంలో ఉంటూ హెయిర్ సెలూన్ షాప్ నిర్వహిస్తున్నాడు, మహ్మద్ అమీర్ అలియాస్ అమీర్ అలియాస్ రాజా కలిసి గన్స్ విక్రయించేందుకు ప్లాన్ వేశారు. ఆరోతరగతి వరకు చదువుకున్న జీషాన్ తల్లిదండ్రులతో కలిసి నగరానికి 2016లో వచ్చి హెయిర్ సెలూన్‌లో పనిచేశారు. తర్వాత సొంతంగా 2019లో రక్షాపురంలో హెయిర్ సెలూన్ ఏర్పాటు చేశారు, తర్వాత గోల్కొండ, బాలాపూర్‌లో షాపులు ఏర్పాటు చేశారు. రాంపూర్‌కు చెందిన తన స్నేహితుడు మహ్మద్ అమీర్ మూడేళ్ల క్రితం నగరానికి వచ్చి జీషాన్ వద్ద పనిచేస్తున్నాడు. వ్యసనాలకు బానిసగా మారిన జీషాన్ లావిష్ లైఫ్ స్టైల్ అనుసరించేవాడు. వాటికి డబ్బులు లేక పోవడంతో కంట్రీ మేడ్ తుపాకులు తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయించాలని ప్లాన్ వేశాడు. ఈ విషయం తన స్నేహితుడు అమీర్‌కు చెప్పాడు, దీని అతడు అంగీకరించడంతో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, రాంపూర్ సిటికి చెందిన అర్షి ఖాన్‌ను సంప్రదించాడు. అతడికి నాటుతుపాకులు తయారు చేసే వారితో సంబంధాలు ఉండడంతో అతడి ద్వారా తుపాకులు కొనుగోలు చేసి ఇక్కడ విక్రయించాలని ప్లాన్ వేశారు. ఈ క్రమంలోనే అర్షి ఖాన్ వద్ద 5 రకాల నాటు తుపాకులను కొనుగోలు చేశారు. వాటిని తీసుకుని వచ్చి విక్రయించేందుకు ప్లాన్ వేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఇద్దరు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# దేశవాళీ తుపాకులు విక్రయించే

# అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

- 5 తుపాకులు, 16 రౌండ్ల బుల్లెట్లు స్వాధీనం

హైదరాబాద్ సిటీ, మే 29 (ఆంధ్రజ్యోతి): దేశవాళీ తుపాకులు విక్రయించే అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను ఎస్‌వోటీ, బాలానగర్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎల్‌బీనగర్ క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మహేశ్వరం డీసీపీ సునీతారెడ్డి, ఎస్‌ఓటీ ఏడీసీపీ షాకీర్ హుస్సేన్‌తో కలిసి రాచకొండ సీపీ సుధీర్‌బాబు వివరాలను వెల్లడించారు. ఉత్తరప్రదేశ్ రామ్‌పూర్‌కు చెందిన మహ్మద్ జీషాన్ అలియాస్ జీఖాన్ (28), అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ అమీర్ అలియాస్ అమీర్ అలియాస్ రాజా (24)లు స్నేహితులు. జీషాన్ తన తల్లిదండ్రులతో కలిసి 2016లో నగరానికి వలస వచ్చాడు. కొన్నాళ్లపాటు సెలూన్‌లో పనిచేసి




స్వాధీనం చేసుకున్న తుపాకులను చూపుతున్న సీపీ సుధీర్‌బాబు

# దేశవాళీ తుపాకులు విక్రయించే అంతర్రాష్ట్ర ముఠా అరెస్ట్

(5వ పేజీ తరువాయి)

ఆ తర్వాత సొంతంగా నగరంలో మూడు సెలూన్‌లను ప్రారంభించాడు. అందులో పనిచేసేందుకు తన స్నేహితుడు అమీర్‌ను నగరానికి పిలిపించు కున్నాడు. వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో యూపీ నుంచి తుపాకులను తెచ్చి నగరంలో విక్రయించాలని ఇద్దరూ పథకం వేశారు. అందులో భాగంగా జీషాన్ ఉత్తరప్రదేశ్‌లోని రామ్‌పూర్‌కు చెందిన తన స్నేహితుడు అర్షిఖాన్‌ను తుపాకులు కావాలని సంప్రదించి, 5 రకాల దేశవాళీ తుపాకులు (తపంచా) లతో పాటు బుల్లెట్లు కొనుగోలు చేసి, నగరానికి తీసుకువచ్చారు. పక్కా సమాచారమందుకున్న మహేశ్వరం ఎస్ఓటీ, బాలాపూర్ పోలీసులు వీరి కదలికలపై నిఘా పెట్టారు. తుపాకులను బాలాపూర్‌లోని సెలూన్‌లో దాచి పెట్టేందుకు తీసుకువెళుతున్న జీషాన్, అమీర్‌లను అదుపులోకి తీసుకు న్నారు. వారి నుంచి 5 దేశవాళీ తుపాకులు (తపంచాలు), 13 లైవ్ రౌండ్ బుల్లెట్లు, 5 షాట్‌గన్ షెల్స్ రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.